


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
8 పేజీలు | సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com



## ఎన్నికల నిర్వాహణకు పటిష్టమైన నిఘా

- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి
- డ్రోన్ పెట్రోలింగ్ యూనిట్ ప్రారంభం

12లో..



## ఉద్యోగులకు ఇబ్బందులు తెచ్చిన పోస్టల్ బ్యాలెట్

- కనీస సమాచారం లేకపోవడంతో తికమక
- ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ తెలియక పరేషాన్..!

2లో..



# ఇటు పీఎం.. అటు సీఎం..!



- నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రధాని మోదీ ప్రచారం
- ఖానాపూర్‌లో ప్రచార సభకు హాజరైన సీఎం కేసీఆర్
- నిర్మల్ జిల్లాలో ఒకే రోజున అగ్రనేతల ప్రచారం
- బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు
- ఆసక్తికరంగా మారిన ఎన్నికల సమరం



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, నిర్మల్, ఖానాపూర్‌టౌన్

ఒకే జిల్లా..ఒకే రోజు ఇద్దరు వేర్వేరు పార్టీలకు చెందిన అగ్రనేతలు ప్రచార సభల్లో పాల్గొనడం ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు మరో మూడు రోజులే సమయం ఉండటంతో ఎన్నికల సమరం రసవత్తరంగా మారింది. ఆయా పార్టీల అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఆయా పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఈ క్రమంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ లు ఆదివారం ఒకే రోజున నిర్మల్ జిల్లాలో ప్రచార సభలు నిర్వహించాయి. నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వ:హించిన బీజేపీ విజయ సంకల్ప సభకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకాగా.. ఖానాపూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరయ్యారు. ఇరువురు నాయకులు వారి పార్టీల అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో తొలిసారి అధికారంలోకి రాబోతున్నామని ప్రధాని మోదీ చెప్పగా.. రాష్ట్రంలో మూడో సారి అధికారం తమదేనని సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేయడం ఎన్నికల సమరాన్ని మరింత రసవత్తరంగా మార్చుతోంది. ఈ సభలకు వేలాది సంఖ్యలో

మిగతా..2లో...



# రసవత్తరం.. సిర్పూర్ రణం..!


**చతుర్ముఖ పోటీలో గెలుపెవరిదీ..?**

**సంఖ్యాపరంగా చూస్తే తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గం సిర్పూరు(టి) నియోజకవర్గం. ఈ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఎన్నికలు రసవత్తరంగా మారాయి. మొత్తం 13 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా ప్రధానంగా నాలుగు పార్టీల అభ్యర్థుల మధ్యే పోరు జరుగుతోంది. ఈ నలుగురు అభ్యర్థులు బలమైన అభ్యర్థులే కావడం, పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తుండడంతో విజయం ఎవరిని వరిస్తుందనే విషయంలో ఆసక్తి నెలకొంది.**

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు (టి) నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, బీఎస్పీ నుండి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బీజేపీ నుండి డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు, కాంగ్రెస్ నుండి రావి శ్రీనివాస్‌లు పోటీ చేస్తున్నారు. ఈ నలుగురు అభ్యర్థులలో ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్పకు మాత్రమే ఎమ్మెల్యేగా అనుభవం ఉంది. మిగిలిన వారు కొత్తే అయినా, వారు రాజకీయ ఉద్దండులే కావడం ఇక్కడ ఆసక్తికి కారణమైంది. బీఆర్ఎస్ నుండి పోటీ చేస్తున్న కోనేరు కోనప్ప ఇప్పటికే ఈ నియోజకవర్గం నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం నాలుగోసారి విజయం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. తన 15 ఏళ్ల కాలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో ముందుకు పోతున్నారు. అభివృద్ధితో పాటు ప్రజలకు తాను చేసిన సేవా కార్యక్రమాలను కూడా ఆయన ప్రచారంలో వాడుకుంటున్నారు. ప్రభుత్వం మీద వ్యతిరేకతతో పాటు, ఎమ్మెల్యే మీద కూడా సహజంగా వచ్చిన వ్యతిరేకత కోనప్పకు ఇక్కడ ప్రతికూలాంశంగా మారే అవకాశముంది. గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలో అభివృద్ధిని విస్మరించి కేవలం అన్నదానానికే పరిమితమయ్యారనే విమర్శలు ఆయన మీద ఎక్కువగా ఉన్నాయి.

మిగతా..2లో...


బీఎస్పీ అభ్యర్థి



# ఇటు పీఎం.. అటు సీఎం..!

(మొదటి పేజీ తరువాయి)

జనాలు హాజరై విజయవంతం చేశారు.

**అధికారంలోకి వస్తే హామీల అమలు**

నిర్మల్ జిల్లా కేంద్రంలో బీజేపీ నిర్వహించిన విజయ సంకల్ప సభకు ప్రధాని మోదీ హాజరుకావడంతో భారీ ఎత్తున బీజేపీ శ్రేణులు కదలివచ్చాయి. రాష్ట్రంలో అవినీతి సర్కారు రాజ్యమేలుతోందని.. బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం అవసరమని మోదీ వెల్లడించారు. ముందుగా బాసర సరస్వతి అమ్మవారి జిల్లాకు రావడం ఆనందంగా ఉందని.. కొమురంభీం, రాంజీగోండు బిడ్డలకు శుభాభివందనాలు తెలిపారు. నిర్మల్ కొయ్య బొమ్మల పరిశ్రమ నిర్లక్ష్యానికి గురైందని గుర్తుచేశారు. తాము అధికారంలోకి రాగానే అత్యంత ప్రాధాన్యత ఇస్తామని వివరించారు. ఇప్పటికే నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నామని ఈ బోర్డుతో నిర్మల్ రైతులకు కూడా మేలు జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. బీజేపీ అధికారంలోకి రాగానే సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

**బీఆర్ఎస్‌తోనే సంక్షేమం..!**

రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాల్సిన అవసరముందని సీఎం కేసీఆర్ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ విధానాలను తీవ్రస్థాయిలో తప్పు పట్టారు. 58ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదని దుయ్యబట్టారు. ఈ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తుచేశారు. ఖానాపూర్ నియోజకవర్గంలో 7300మందికి పోడు పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. వారికి రైతు భరోసాను కూడా మంజూరుచేస్తున్నట్లు తెలిపారు. మరోసారి గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత అందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తామని భరోసా ఇచ్చారు. రైతులకు 24గంటలు కరెంటు కావాలంటే జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ అభివృద్ధి కోసమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

**వేలాది గా తరలివచ్చిన జనం**

నిర్మల్ జిల్లాలో నిర్వ:హించిన రెండు వేర్వేరు సభలకు జనాలు వెల్లువలా కదలివచ్చారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వ:హించిన బీజేపీ సభకు వివిధ ప్రాంతాల నుంచి జనాలు తరలిరాగా.. ఖానాపూర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ సభకు సైతం జనాలు తండోపతండాలుగా తరలిరావడం కనిపించింది. మరో మూడు రోజుల్లో పోలింగ్ జరగనుండటంతో నిర్మల్ జిల్లాలో అగ్రనేతల ప్రచారం ఎవరికి కలిసి వస్తుందోనని జనాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. నిర్మల్ బీజేపీ సభలో బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, నిర్మల్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి, ఆదిలాబాద్, ఖానాపూర్, ముధోల్, ఆసిఫాబాద్ అభ్యర్థులు పాయల్ శంకర్, రాథోడ్ రమేష్, రామారావు పటేల్, ఆత్మారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఖానాపూర్‌లో నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరం.. సిర్పూర్ రణం..!

(మొదటి పేజీ తరువాయి)

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాజకీయాలలోకి వచ్చీ రావడంతోనే ఈ నియోజకవర్గాన్ని ఎంచుకొని ఇక్కడి నుండి పోటీకి సిద్ధమయ్యారు. గురుకులాల కార్యదర్శిగా కొనసాగిన ఆయనకు వెనుకబడిన వర్గాలలో మంచి పేరుండడంతో దానిని తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. బహుజనులకు రాజ్యాధికారం అనే నినాదంతో ఆయన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లను రాబట్టుకుని విజయం సాధించాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలను తన పార్టీలో చేర్పించుకుంటూ ప్రచారంలో ముందంజలో ఉన్నారు. ఆర్ఎస్పీ అందుబాటులో ఉన్న సమయంలో ఊపందుకుంటున్న ప్రచారం, ఆయన లేని సమయంలో బలహీనమవుతోందనే ప్రచారం ఇక్కడ ఉంది. బీజేపీ అభ్యర్థి డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబుది రాజకీయ కుటుంబం కావడంతో నియోజకవర్గంలో ప్రత్యేక ఓటు బ్యాంక్ ఉంది. గత ఎన్నికలలో కాంగ్రెస్ నుండి పోటీ చేసిన హరీష్‌బాబు సుమారుగా 60 వేల ఓట్లు రాబట్టుకున్నారు. తన తండ్రి పురుషోత్తంరావు చేసిన మంచి పనులకు తోడు గత ఎన్నికలలో ఓడిపోయిన సానుభూతి, బీజేపీ ఓటు బ్యాంక్ తనకు కలిసివచ్చి ఈ ఎన్నికలలో ఖచ్చితంగా విజయం సాధిస్తాననే ధీమాలో ఆయన ఉన్నారు. బీజేపీ అంటే కొన్ని వర్గాలలో స్వతహాగా ఉండే వ్యతిరేకత ఇక్కడ ఈయనకు ప్రతికూలాంశంగా మారుతోంది. కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న రావి శ్రీనివాస్ నియోజకవర్గంలో ప్రచార జోరును పెంచారు. ఈయన గతంలో టీడీపీ, బీఎస్పీల నుండి పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుత ఎన్నికలకు ముందే బీజేపీలో నుండి కాంగ్రెస్‌లోకి వచ్చారు. కొన్నేళ్లుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నానని, తనకు ఒక్క అవకాశమివ్వాలంటూ ఆయన ప్రచారం చేస్తున్నారు. మరి సిర్పూరు ఓటర్లు పాత అభ్యర్థికి పట్టం కడుతారా, లేక ఈ నియోజకవర్గం నుండి కొత్త అభ్యర్థికి అవకాశం కల్పిస్తారా అనేది వేచి చూడాల్సిందే.

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**వేమనపల్లి :** మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన వేమనపల్లిలో ఆదివారం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి అధ్వర్యంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పిస్తున్నామన్నారు.

## కాంగ్రెస్‌కు హెచ్ఎంఎస్ మద్దతు

**నవతెలంగాణ-నస్పూర్**

హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ఆదేశాల మేరకు నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్‌కు మద్దతు ఇస్తున్నట్లు హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ సారయ్య పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో సారయ్య అధ్యక్షతన హెచ్ఎంఎస్ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి ప్రేంసాగర్ రావును కలిసి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చి విస్మరించడం జరిగిందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించి ట్రేడ్ యూనియన్ల వ్యవస్థను సర్వనాశనం చేయడం లాంటి విధానాలను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలని నిర్ణయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ స్ట్రాంగ్ టీం నాయకులు అశోక్, సందీప్, లక్ష్మణ్, నర్సయ్య, వెంకటస్వామి, రాధాకృష్ణ, సాయిక్రిష్ణారెడ్డి, సదయ్య, బాలయ్య, సాగర్, శ్రీనివాస్, యూత్ నాయకులు శివాజీ పాల్గొన్నారు.

# ఏజెంట్లే కీలకం..!

**పోలింగ్ బూత్, కౌంటింగ్ హాల్‌లో అభ్యర్థుల తరపున పరిశీలన కోసం కూర్చునే ఏజెంట్ల పాత్ర చాలా కీలకం. బోగస్ ఓట్లు పడకుండా ఓటు వేయడానికి వచ్చిన వారిని నిశితంగా పరిశీలించడం. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో చాలా మట్టుకు కొత్త ఓటర్లు మారుతూవుంటారు వారిని గుర్తించడం కష్టం ఇలాంటి సందర్భాల్లో ఆయా వార్డుల్లో స్థానికంగా అందరికి సూపరిచితమైన వ్యక్తిని ఏజెంట్‌గా నియమించుకోవాలి. అతను విశ్వాసపాత్రుడై ఉండాలి ఎదుటి పార్టీ వారికి అమ్ముడు పోతే ఇక అభ్యర్థి సంగతి అంతే. కౌంటింగ్ రోజుకుడా చురుకుగా వ్యవహరించే వ్యక్తులనే ఎజెంట్లుగా నియమించడం ఉత్తమం.**

**నవతెలంగాణ-హాజీపూర్**

నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పోరులో అభ్యర్థులు రాత్రి వరకు శ్రమించి ఓటర్లను మచ్చికచేసుకొనే పనిలో మునిగిపోతారు. పోలింగ్ రోజు అభ్యర్థులు పోలింగ్ కేంద్రం బయట ఓటర్లకు దండాలు పెడుతూ ఓట్లను అభ్యర్థిస్తారు. పోలింగ్ కేంద్రం లోపల ఏజెంట్లను నియమించుకొని ఓటరు అసలు ఓటరేన లేదా అనేది ఏజెంట్లకు సమ్మతమైతేనే అధికారులు ఓటు వేసేందుకు వీలు కల్పిస్తారు. పోలింగ్ కేంద్రంలో వుండే ఏజెంట్లు అభ్యర్థులకు విశ్వాస పాత్రులై ఉంటేనే వారికి న్యాయం జరుగుతుంది. ఒక వేళ వేరే పార్టీ వారికి అమ్ముడు పోతే అక్కడ బోగస్ ఓట్లు పడి అభ్యర్థుల తలరాత తారుమారయ్యే అవకాశం ఉంది. ఓటింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే వరకు ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి. లెక్కింపు రోజు కూడా చురుకుగా వుండే వ్యక్తులనే ఎజెంట్లుగా నియమించుకోవాలి. ఈవీఎం ఓటు ఎలా లెక్కిస్తారు పరిశీలించి ఏమైనా తేడాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకుపోవాలి. ఏ చిన్న పొరపాటు ఉన్న జాతకాలు తారుమారయ్యే ప్రమాదం ఉంటుంది. ఒక్క ఓటుతో కూడా ఓడిపోవాల్సిన పరిస్థితులు రావచ్చు. గత ఎన్నికల్లో మంచిర్యాల నియోజవర్గంలో కేవలం 4వేల పైచిలుకు ఓట్ల తేడా మాత్రమే వచ్చింది .

**ఏజెంట్ల నియమ నిబంధనలు**

- **పోలింగ్ ఏజెంట్లు అదే గ్రామానికి,పట్టణానికి చెందినవారయ్యి ఉండాలి.ఓటరుగా నమోదై ఉండి.ఎన్నికల సంఘం ఫోటో గుర్తింపు కార్డ్ కలిగి ఉండాలి.**
- **ప్రతీ పోలింగ్ కేంద్రం కు ప్రతీ అభ్యర్థి తరపున ఒక పోలింగ్ ఏజెంట్ ,ఇద్దరు రిలీఫ్ ఎజెంట్లను నియమించుకోవచ్చు.**
- **పోటీ చేస్తున్న అభ్యర్థి లేదా అతని ఎన్నికల ఏజెంట్ నియామక పత్రం పొందినవారికి నిరూపణ డిక్లరేషన్ పై ఏజెంట్ పాస్ జారీ చేస్తారు.**
- **ఒక్కో బూత్ కు మూడు పాస్ లు జారీ చేసినా..ఒక్కరు మాత్రమే కూర్చోవడానికి అనుమతి ఉంటుంది.**
- **ఓటర్ల జాబితా బయటకు తీసుకెళ్లేందుకు వీలుండదు.**
- **పోలింగ్ ఏజెంట్లు ఒక గంట ముందు పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలి.ఆలస్యంగా వెళ్లినా అధికారులు వారి ప్రక్రియ వారు చేసుకుపోతారు.ఆలస్యమైతే ఈ వీ ఎం సీల్ లో ఏజెంట్ సంతకం చేయడం,పరిశీలన చేయలేకపోతారు.అలాగే పోలింగ్ ముగిసిన తరువాత సీలంగ్ ప్రక్రియను పర్యవేక్షించి దానిపై సంతకం చేయాలి.**
- **పోలింగ్ ఏజెంట్లు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్,వైర్లెస్,కార్డ్ లెస్ లు తీసుకుపోకూడదు.**
- **పార్టీ కండువాలు ,గుర్తులు ధరించరాదు,వేయని ఓటర్ల వివరాలను చీటి పై రాసి బాయటకు పంపించకూడదు.**
- **పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రతీ కదలిక ,తతాంగాన్ని ఏజెంట్ నిషితంగా పరిశీలించి అనుమానాలు ఉంటే ప్రిసైడింగ్ అధికారికి,పరిశీలకులు,సూక్ష్మ పరిశీలకులకు ఫిర్యాదు చేయాలి.పోలింగ్ పై అబ్యఅంతరం తెలియజేయవచ్చు.**

# ఉద్యోగులకు ఇబ్బందులు తెచ్చిన పోస్టల్ బ్యాలెట్

**• కనీస సమాచారం లేకపోవడంతో తికమక • ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ తెలియక పరేషాన్..!**

**నవతెలంగాణ-ఆసిఫాబాద్**

ప్రజాస్వామ్యంలో ఓటు విలువ ఎంతో ప్రాధాన్యమైనది. ఓటు హక్కు కలిగిన ప్రతి వ్యక్తి దానిని వినియోగించుకోవాలని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఎన్నో రకాల ప్రచారాలను నిర్వహిస్తోంది. నూతన ఓటర్ల నమోదు దగ్గర నుండి సర్వీస్ ఓటర్లతో ఓటు వేయించే ప్రక్రియ వరకు పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. అయితే ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి మాత్రం తమ ఓటుకు సంబంధించి వినియోగించుకునే విధానం తెలియక, చెప్పేవారు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల 27 వరకు అవకాశం ఉండడంతో వారు ఓటు హక్కు వినియోగించుకుంటారా లేగా అనే అనుమానంతో బాధపడుతున్నారు.

**జిల్లాలో ఎన్నికల విధుల్లో 3000 మంది**

జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ నియోజకవర్గాల్లో 597 పోలింగ్ కేంద్రాల్లో దాదాపుగా 3000 మంది ఎన్నికల విదులు నిర్వహించనున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి పీఓ, ఏపీఓతో పాటు ఇద్దరు ఒపీఓలు విదుల్లో పాల్గొననుండగా రూట్ అధికారులు, వెబ్ క్యాస్టింగ్ సిబ్బందితోపాటు 20 శాతం అదనంగా రిజర్వ్‌లో ఉంచనున్నారు. వీరందరు కలిస్తే 3వేల మంది వరకు విదులు నిర్వహిస్తారు.

**పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ఇబ్బందులు**

జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించనున్న 3000 మంది సిబ్బంది దాదాపుగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనున్నారు. వీరు గతంలోనే పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో జిల్లాకు చెందినవారితో ఇతర జిల్లాలకు చెందిన వారు కూడా పనిచేస్తున్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమందికి ఆన్లైన్‌లో అప్రూవ్ అని చూపిస్తుండడంతో తాము విధులు నిర్వహించే కాగజ్‌నగర్ నియోజకవర్గంలోని ఆర్డీఓ కార్యాలయానికి వెళ్తే అక్కడికి వారి ఓటు రాలేదని చెప్పడంతో కంగుతింటున్నారు. మరి కొంతమందికి శనివారం నాటికి కూడా ఆన్ లైన్‌లో అప్రూవ్ చూపించకపోవడంతో తమకు ఓటు వస్తుందో లేదో అని మదనపడుతున్నారు.




**కనీసం సమాచారం లేక తికమక**

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు అనేక సందేహాలు వచ్చినప్పటికీ వాటిని తీర్చడానికి ఎవరు లేకపోవడంతో తికమక పడుతున్నారు. శనివారం కాగజ్‌నగర్ ఆర్టీఓ కార్యాలయానికి వచ్చిన ఉద్యోగులు ఓటు లేదని తెలియడంతో తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. కనీస సమాచారం కూడా ఇచ్చేవారు లేరని మండిపడ్డారు. అసలు ఉద్యోగులకు ఓటు హక్కు కల్పించుకునే అవకాశం ఇస్తారా లేదా అని ఆవేశపడ్డారు.

### ఓటు ఇంకా రాలేదని చెబుతున్నారు



**పగిడి ప్రకాష్, జూనియర్ లెక్చరర్, రెబ్బెన కళాశాల.**

నేను ప్రభుత్వ జూనియర్ కళాశాల రెబ్బెనలో పనిచేస్తున్నాను. సిర్పూర్ నియోజకవర్గంలో నాకు ఎన్నికల విధులు కేటాయించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోగా నాకు ఆన్‌లైన్‌లో ఓటు అప్రూవ్ అని వచ్చింది. కాగజ్ నగర్ ఆర్డీఓ కార్యాలయానికి వస్తే అక్కడ ఓటు లేదని చెప్పడంతో తిరిగి వెళుతున్నాను. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఉద్యోగులకు కనీసం సమాచారం ఇచ్చేవారు లేకుండా పోయారు.

## ANNEXURE 43
## (CHAPTER 3, PARA 3.8)
## FORMATS C-1 TO C-3

### Format C-1
(For candidate to publish in newspapers, TV)

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : VEDMA BHOJJU
H.No.1-15, KALLURGUDA VILLAGE
GP GHANPUR, MANDAL. UTNOOR
DISTRICT. ADILABAD, TELANGANA STATE
PINCODE. 504311

Name of Political Party : INDIAN NATIONAL CONGRESS

Name of Election : LEGISLATIVE ASSEMBLY (TELANGANA STATE)

Name of Constituency : 006 - KHANAPUR (ST) ASSEMBLY CONSTITUENCY

**I VEDMA BHOJJU**, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No | Pending criminal cases | | | Details about cases of conviction of criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and Status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| 1 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.177/2018 pending | 147,188,332,353,427,120-B, 307, 153-A IPC Sec 3 of PDPP Act | No | No |
| 2 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr.No. 245/2017 pending | 147, 188, 353, 427, 120-B, 307,153-A IPC Sec 3 of PDPP Act | No | No |
| 3 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.246/2017 pending | 147, 188, 353, 427, 120-B, 307,153-A IPC Sec 3 of PDPP Act | No | No |
| 4 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.247/2017 pending | 147, 448,427, 120-B, 188 IPC | No | No |
| 5 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.249/2017 pending | 457, 380, 307, 120-B IPC | No | No |
| 6 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.252/2017 pending | 457, 380,435, 120-B, 188 IPC | No | No |
| 7 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.253/2017 pending | 457, 380, 435, 120-B, 188 IPC | No | No |
| 8 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.250/2017 pending | 395, 398, 120-B, 188 IPC | No | No |
| 9 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.251/2017 pending | 447, 427, 120-B, 188 IPC | No | No |
| 10 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.254/2017 pending | 447, 427, 120-B, 188 IPC | No | No |
| 11 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.255/2017 pending | 395, 398, 120-B, 188 IPC | No | No |
| 12 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.256/2017 pending | 395, 398, 120-B, 188 IPC | No | No |

మిగతా 4వ పేజీలో

## అవివేకంతో మాట్లాడుతున్న వివేక్ మాటలు నమ్మొద్దు



**నవతెలంగాణ-జైపూర్**

ప్రాంత ప్రజల కష్టాలు తెలియని గడ్డం వివేక్ అవివేకంతో మాట్లాడుతున్నాడని, వివేక్ మోసపూరిత మాటలు నమ్మొద్దని చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ విమర్శించారు. ఆదివారం మండల పరిధిలో గ్రామాల వారిగా నిర్వహించిన రోడ్‌షోలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్‌ను విమర్శిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. రామారావుపేట్, ఇందారం, నర్సింగాపూర్, వేలాల, శివ్వారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. రామారావుపేట్-ఇందారం మధ్య రూ.2.80 కోట్లతో చెరువుకట్ట మీదుగా బీటీ రోడ్డు నిర్మించడం ద్వార రాకపోకల ఇబ్బందులు దూరమయ్యాయని పేర్కొన్నారు. రూ.2.20 కోట్లతో వేలాల గట్టుమల్లన్న రోడ్డు నిర్మించడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో గట్టుమల్లన్న ఆలయాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మీలో ఒకడిగా మీ ఇంటి బిడ్డగా ఉంటున్న మీ బాల్క సుమన్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఐదు సంవత్సరాలు అడ్రస్ లేని వివేక్ ఓట్ల కోసం కోట్లు పట్టుకుని చెన్నూర్‌లో అడుగుపెట్టాడని అన్నారు. డబ్బు సంచులతో ప్రజలను మోసం చేయడానికి వచ్చిన వివేక్‌కు ఎట్టి పరిస్థితుల్లో ఓట్లు వేయవద్దని పిలుపునిచ్చారు. నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కటిక చీకట్లు చూసిన గ్రామీణులు బీఆర్ఎస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల వారిగా నిర్వహించిన రోడ్డుషో పొడవు మహిళలు, యువకులు సుమన్ కాన్వాయికి అడుగడుగు స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకడంతో పాటు బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు బీఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి



**నవతెలంగాణ-జన్నారం**

క్షయ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎన్‌టీబీపీ ప్రోగ్రాం అధికారి, డాక్టర్ ఫయాజ్ ఖాన్ అన్నారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, ఆదివారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో 51 మందికి క్షయ, ఎక్రే పరీక్షలు నిర్వహించగా, అందులో ముగ్గురికి క్షయ వ్యాధి బయటపడగ వారికి ఉచితంగా మందులు గోళీలు అందించారు. గ్రామాల్లో క్షయ వ్యాధి అనుమానం ఉన్నవారు తప్పకుండా మండల కేంద్రానికి వచ్చి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సంప్రదించాలని సూచించారు. ముందస్తుగా గుర్తిస్తే చికిత్స ద్వారా నయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ, సూపర్‌వైజర్ ఎమ్మెల్ హెచ్‌పీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

**నవతెలంగాణ-రామకృష్ణాపూర్**

సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వివేక్ వెంకటస్వామిని గెలిపించాలని పట్టణంలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌సీడబ్ల్యూయూ ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, సీపీఐ జిలా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. గత పది సంవత్సరాలు నుంచి బీఆర్ఎస్ చేసినటువంటి అవినీతి అక్రమాలను వివరించి బీఆర్ఎస్‌ను రాష్ట్రం నుంచి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం కాపాడాలన్న, ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న, అభివృద్ధి జరగాలన్న చేతి గుర్తుకు ఓటు వేసి బారి మెజార్టీతో గెలిపంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం వంశీ, జిల్లా సమితి సభ్యులు పెర్క సంపత్, మిట్ట పెల్లి పౌల్, కమలమ్మ, నక్క వెంకటస్వామి, కాదండీ సాంబయ్య వనం సత్యనారయణ, నాయకులు ఈరవేని రవిందర్, తోకల రాజయ్య, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు పాల్గొన్నారు.

3వ పేజీ తరువాయి

| | | | | | |
|---|---|---|---|---|---|
| 13 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.257/2017 pending | 448, 427, 120-B, 188 IPC | No | No |
| 14 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.258/2017 pending | 427, 120-B, 188 IPC | No | No |
| 15 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.259/2017 pending | 395, 398, 427, 120-B, 188 IPC | No | No |
| 16 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.260/2017 pending | 395, 398, 120-B, 188 IPC | No | No |
| 17 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.261/2017 pending | 447, 427, 307,120-B, 188 IPC | No | No |
| 18 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.262/2017 pending | 395, 398, 427, 120-B, 188 IPC | No | No |
| 19 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.263/2017 pending | 395, 398,, 120-B, 188, 427 IPC | No | No |
| 20 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.264/2017 pending | 447, 448, 427,307, 120-B, 188 IPC | No | No |
| 21 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.265/2017 pending | 448, 427, 120-B, 188 IPC | No | No |
| 22 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.266/2017 pending | 395, 398, 120-B, 188, 427 IPC | No | No |
| 23 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.267/2017 pending | 447, 427, 435, 120-B, 188 IPC | No | No |
| 24 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.268/2017 pending | 147, 148, 120-B, 427, 395, 436 r/w 149 IPC | No | No |
| 25 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.269/2017 pending | 147, 148, 120-B, 427, r/w 149 IPC | No | No |
| 26 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.270/2017 pending | 147, 148, 427, 120-B, 188 r/w 149 IPC | No | No |
| 27 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.271/2017 pending | 147, 148, 427, 120-B, 188 r/w 149 IPC | No | No |
| 28 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.272/2017 pending | 147, 148, 427, 120-B, 188 r/w 149 IPC | No | No |
| 29 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.273/2017 pending | 147, 148, 427, 435, 120-B, 188 r/w 149 IPC | No | No |
| 30 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.274/2017 pending | 147, 427, 120-B, 435, 188 r/w 149 IPC | No | No |
| 31 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.275/2017 pending | 147, 427, 307, 120-B, 188 r/w 149 IPC | No | No |

మిగతా 5వ పేజీలో

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**నవతెలంగాణ-చింతలమానేపల్లి**

మండల కేంద్రంలో ఆదివారం బీఎస్పీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ సిర్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు డోకే రాజన్న, మండల ఇన్‌ఛార్జి జాడి తిరుపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేని నివాళ్లు అర్పిచంఆరు. అనంతరం రాజన్న మాట్లాడుతూ డాక్టర్ భీంరావు అంబేద్కర్ కృషి వల్లనే, 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించబడి, 26 జనవరి 1950 నుంచి అమలులోకి వచ్చిందని తెలిపారు. రాజ్యాంగ రచనకు పట్టిన కాలం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి మన భారతదేశానికి రాజ్యాంగాన్ని అనుసరిస్తూ, ఈ రోజు భేద భావం లేకుండా మనమంతా ఒకటని చాటుకోవడానికి భారత రాజ్యాంగమే అన్నారు. ఈ రోజు ఎన్నికలలో పేద, బడుగు, బలహీన వర్గాలకు అందరికీ సమానమైన ఒకే ఒక ఓటు హక్కు కాబట్టి, ఓటు హక్కును విస్మరించకుండా, ఓటు హక్కు విలువను రేపటి భవిష్యత్తు తరానికి రూపుదిద్దే మార్గమే ఓటు హక్కు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో కుమార్, భుదజి, సతీష్, ఆనంద్ రావు, బిక్షపతి, లవ్ దాస్, రమేష్, కొండయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తపై దాడి



**నవతెలంగాణ-రామకృష్ణాపూర్**

పట్టణంలోని స్థానిక అబ్రహంనగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త మిట్టె బాలకృష్ణపై శనివారం అర్ధరాత్రి బీఆర్ఎస్ పార్టీ 4వ వార్డు కౌన్సిలర్ రెవెల్లి ఓదెలు అన్న కొడుకులు దాడి చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మిట్టే బాలకృష్ణ స్వగహంలో వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీ, ఎఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్యలు పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు అమానుషమని, ఓటమి భయంతోనే సుమన్ ఇలాంటి దాడులకు తెగబడుతున్నాడని మండిపడ్డారు. ఈ నెల 30న ఇసుకాసురుడు అంతమవుతాడని అన్నారు. ఖబడ్దార్ సుమన్ కాంగ్రెస్ కార్యకర్తలు కన్నెర్రచేస్తే నువ్వు రోడ్లమీద తిరగలేవని ధ్వజమెత్తారు. ఇప్పటికే నిన్ను, నీ ప్రచార వాహనాల్ని జనం తరుముతున్నరు, అయినా నీకు సిగ్గొస్థలేదా అని పేర్కొన్నారు. డిసెంబర్ 3న చెన్నూర్‌కి పట్టిన చీడ, పీడ వదులుతుందని అన్నారు.

# కన్నెపల్లి, భీమిని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఫ్లాగ్ మార్చ్




**నవతెలంగాణ-తాండూర్**

బెల్లంపల్లి సబ్ డివిజన్ కన్నెపల్లి భీమిని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఆదివారం నిర్వహించిన ఫ్లాగ్ మార్చిలో బెల్లంపల్లి ఏసీపీ సదయ్య పాల్గొన్నారు. తాండూర్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భీమిని తాండూర్ సర్కిల్ పరిధిలోని పోలీసులు సిఐఎస్ఎఫ్ జవాన్లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ సదయ్య మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీ అభ్యర్థులు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రచారాన్ని నిర్వహించుకోవాలన్నారు. సీఆర్పీఎఫ్ బలగాలకు స్థానిక పరిస్థితుల గురించి వీధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎస్సై రాజశేఖర్, మాదారం ఎస్సై అశోక్, కన్నెపల్లి ఎస్సై నరేష్‌తో పాటు సర్కిల్ పోలీసు సిబ్బంది, జార్కండ్ పోలీస్ బలగాలు పాల్గొన్నారు.

4వ పేజీ తరువాయి

| | | | | | |
|---|---|---|---|---|---|
| 32 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.276/2017 pending | 144, 147, 148, 427,436, 395, 120-B, 188 r/w 149 IPC | No | No |
| 33 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.277/2017 pending | 144, 147, 427, 436, 120-B, 188 r/w 149 IPC | No | No |
| 34 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.278/2017 pending | 144, 147,148, 427, 436, 395, 120-B, 188 r/w 149 IPC | No | No |
| 35 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.279/2017 pending | 120-B, 147, 148, 324, 307, 505 (2) r/w 34 IPC | No | No |
| 36 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.281/2017 pending | 147,148, 427, 436, 120-B, 188 r/w 149 IPC | No | No |
| 37 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.283/2017 pending | 147,148, 427, 436, 120-B, 188 r/w 149 IPC | No | No |
| 38 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.284/2017 pending | 147,148, 427, 436, 120-B, 188 r/w 149 IPC | No | No |
| 39 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.285/2017 pending | 147,148, 427, 120-B, 188 r/w 149 IPC | No | No |
| 40 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.287/2017 pending | 147,148,448, 427, 324, 436, 188 r/w 149 IPC | No | No |
| 41 | Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad. | Cr. No.293/2017 pending | U/Sec : 147, 148, 447, 427, 120 (B) r/w 149 | No | No |
| 42 | Prl. Junior First Class Magistrate Court Asifabad | Cr. No.112/2017 pending | 147, 148, 427, 447, 448, 120 (B) r/w 149 IPC | No | No |
| 43 | Prl. Junior First Class Magistrate Court Asifabad | Cr. No.113/2017 pending | 147, 148, 427, 435, 120 (B) r/w 149 IPC | No | No |
| 44 | Prl. Junior First Class Magistrate Court Asifabad | Cr. No.38/2017 pending | 147, 148, 427, 120 (B) r/w 149 IPC | No | No |
| 45 | Prl. Junior First Class Magistrate Court Asifabad | Cr. No.39/2017 pending | 147, 148, 427, 120 (B) r/w 149 IPC | No | No |
| 46 | Prl. Junior First Class Magistrate Court Asifabad | Cr. No.40/2017 pending | 147, 148, 427, 435, 120 (B) r/w 149 IPC | No | No |
| 47 | Prl. Junior First Class Magistrate Court Asifabad | Cr. No.41/2017 Pending | 147, 148, 435, 120 (B) r/w 149 IPC | No | No |
| 48 | Prl. Junior First Class Magistrate Court Asifabad | Cr. No.42/2017 pending | 147, 148, 448, 447, 120 (B) r/w 149 IPC | No | No |
| 49 | Prl. Junior First Class Magistrate Court Asifabad | Cr. No.43/2017 pending | 147, 148, 427, 120 (B) r/w 149 IPC | No | No |
| 50 | Prl. Junior First Class Magistrate Court Asifabad | Cr. No.44/2017 pending | 147, 148, 427, 435, 120 (B) r/w 149 IPC | No | No |
| 51 | Prl. Junior First Class Magistrate Court Asifabad | Cr. No.45/2017 pending | 147, 148, 427, 435, 395, 120 (B) r/w 149 IPC | No | No |
| 52 | Prl. Junior First Class Magistrate Court Asifabad | Cr. No.46/2017 pending | 143,186, 188, 149 IPC | No | No |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- VEDMA BHOJJU
INDIAN NATIONAL CONGRESS
006-KHANAPUR (ST) ASSEMBLY CONSTITUENCY

# ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి



**నవతెలంగాణ-రామకృష్ణాపూర్**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆదివారం పట్టణంలో బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ మార్చ్ స్థానిక ఆర్కే-4 గడ్డ, అబ్రహంనగర్, అంబేద్కర్‌నగర్, రాజీవ్ చౌక్, భగత్ సింగ్ నగర్, గంగా కాలనీ, షిర్కే క్వార్టర్స్, సూపర్ బజార్‌లలో జార్కండ్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌తో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీసులు నియమ నిబంధనలు పాటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకుని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రాజశేఖర్, మందమర్రి ఎస్సై చంద్రకుమార్, హరిశేఖర్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీకమాసం పూజలు



**నవతెలంగాణ-కౌటాల**

పవిత్ర కార్తీకమాసం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తులు నిర్వహించుకున్నారు. ఆదివారం ఉదయం సదాశివపేట శివాలయంలో శివ దర్శనానికి భక్తులు బారలుతీరారు. తలోడి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకు స్నానాలు ఆచరించి దీపాలతో నగర సంకీర్తన భజన పాటలతో ఊరేగింపు నిర్వహించారు. దీంతో పాటు ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ పూజారి మల్లొజ్జుల చంద్రశేఖర్ శర్మ కమిటీ సభ్యులు తెలిపారు. శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆలయ ప్రధాన అర్చకులు అంబేద శంకరయ్య, సంతోష్ తెలిపారు. ఉదయం స్వామి వారి దర్శనం, సర్వదర్శనం, దీపాగానాలు, సాయంత్రం ప్రతి సంవత్సరంలాగానే కార్తీక దీపోత్సవం నిర్వహించనున్నట్టు తెలిపారు. పవిత్ర కార్తీక దీపోత్సవంలో భక్తులు పాల్గొని వారికున్న గ్రహదోషాల నుండి విముక్తి పొందాలన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందించనున్నట్టు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని సూచించారు.

# మాటకు కట్టుబడి తెలంగాణ ఇచ్చినం

**నవతెలంగాణ-కడెం**



మాటకు కట్టుబడి పార్టీకి నష్టం కలిగిన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కు ఉందని ఆ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ డా. నరేశ్ జాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులకు పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి వెడ్మా బొజ్జును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన తరువాత ఏ విధంగానైతే పథకాలు అమలు చేశామో అదే విధంగా తెలంగాణలో కూడా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్, నిర్మల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు దుర్గా భవాని, ఎంబడి రాజేశ్వర్, గంగాధర్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేష్ పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



నార్నూర్‌లో నివాళులర్పిస్తున్న దళిత సంఘం నాయకులు

**నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్**

ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా కీర్తి గడించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తోందని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర నాయకులూ రత్నజాడే ప్రజ్ఞ కుమార్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ చౌక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పంచశీల జెండాను ఆవిష్కరించినంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి బౌద్ధ వందన చేశారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు దుర్గం శేఖర్, దయానంద్ కంబ్లె, అనిల్ సావ్దే, దయానంద్, జాడి రాజారెడ్డి, శోభాబాయి తుల్జపురే, గంగారం బోరేకర్, శాలిక్ రావు నగరాడే తదితరులు పాల్గొన్నారు. మరోవైపు టీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవంతో పాటు సంఘం తొమ్మిదవ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్, నక్క రాందాస్, లింగంపల్లి ప్రసన్నకుమార్, నరసింహులు పాల్గొన్నారు.

**తలమడుగు :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం డాక్టర్ బీఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాల మహార్, అంబేద్కర్ సంఘ యువకులు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత రాజ్యాంగం గౌరవించబడుతుందన్నారు. ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. రాజ్యాంగంలోని చట్టాలను తొలగించి పాలకులు వారికి అనుకూలంగా చట్టాలను తయారు చేసుకోవడం బాధాకరమన్నారు. భారత రాజ్యాంగాన్ని అనేకసార్లు సవరణ చేయడం పట్ల బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందులో రూపొందించిన హక్కులను కోల్పోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు దేవన్న, శ్రీనివాస్, భూమన్న, నారాయణ, దీపక్, ప్రవీణ్, నర్సింగ్, ఆనంద్, ఉద్ధావ్ పాల్గొన్నారు.

**నార్నూర్ :** రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ గజానంద్ నాయక్, దళిత నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు, స్వేచ్ఛను కల్పించిందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఇన్‌చార్జి ఛైర్మెన్ సురేష్ ఆడే, ఎంపీటీసీ పరమేశ్వర్, ఫ్యాక్స్ డైరెక్టర్ దుర్గే కాంతారావు, దళిత రత్న అవార్డు గ్రహీత నర్సింగ్ మోరే, బాలాజీ కాంబ్లే, దేవేరావ్ లోకండే, దుర్గే రుక్మ బాయి పాల్గొన్నారు.



తలమడుగులో నివాళులర్పిస్తున్న దళిత సంఘం నాయకులు

# అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్ గెలవాలి



**నవతెలంగాణ-సిరికొండ**

అభివృద్ధి సంక్షేమ పథకాలు నిర్విఘ్నంగా కొనసాగాలంటే బీఆర్ఎస్ మళ్లీ గెలవాలని ఆ పార్టీ నాయకుడు వెన్నెల అశోక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వ్యాపార సుముదాయల్లో వ్యాపారస్తులను కలుస్తూ బీఆర్ఎస్ అమలు చేస్తున్న పథకాలు వివరించారు. ఓ హోటల్‌లో బజ్జీలు వేస్తు ఓటర్లను ఆకర్షించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరుతున్నాయన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగిందన్నారు. గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెంటన్న, ఇక్బాల్, చందు, మల్లేష్, రాజన్న, లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాందా(టి) దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



**నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్**

మండలంలోని చాందా-టిలోని హజ్రత్ సయ్యద్ సిరాజోద్దిన్ దర్గాను స్వతంత్ర అభ్యర్థి అల్లూరి సంజీవరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత సందర్శించారు. ఈ సందర్భంగా దర్గాలో చదర్‌ను సమర్పించి ప్రార్ధనాలు చేశారు. అల్లూరి సంజీవరెడ్డి ఎమ్మెల్యే కావాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కార్తీక దీపోత్సవం

**నవతెలంగాణ -ఆదిలాబాద్ అర్బన్**

కార్తిక మాసాన్ని పురస్కరించుకుని జిల్లలో కార్తిక దీపోత్సవం కార్యక్రమాలను అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. స్థానిక విద్యానగర్‌లో గల శ్రీ దాసాంజనేయ ఆలయంలో శనివారం సాయంత్రం దీపోత్సవాన్ని భక్తి శ్రద్ధల నడుమ జరిపారు. దీపోత్సవానికి పెద్ద ఎత్తున మహిళలు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం వద్ద కోలాహల వాతావరణం నెలకొంది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు జరిపినంతరం వారి సూచనల మేరకు దీపోత్సవం నిర్వహించారు. మహిళలు దీపారాధన చేసి తమ కుటుంబాలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. దీపాల కాంతులతో ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా దర్శనమిచ్చింది. భారీ ఎత్తున వచ్చిన మహిళలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ఆలయ కమిటి అధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చిల్కురి సుభాష్ రెడ్డి, కోరెడ్డి లెనిన్, సభ్యులు వేణుగోపాల్ పాల్గొన్నారు.

# గాండ్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ- ఆదిలాబాద్ అర్బన్**

ఆదిలాబాద్ జిల్లా గాండ్ల సంఘం నూతన కమిటీని మెజార్టీ కులస్తులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం తిర్పెల్లి రామాలయంలో కులస్తులు సమావేశమై కుల సమస్యలపై, నూతన కమిటీ ఎన్నికపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కమిటీ నూతన అధ్యక్షుడుగా పిన్నాంవార్ రాజేష్, ప్రధాన కార్యదర్శిగా తమ్మలవార్ చందు, గౌరవ అధ్యక్షులుగా అసపువార్ విలాస్, కోశాధికారిగా బీర్యాకర్వార్ నాగార్జున్‌లను ఎన్నుకొన్నారు. అదేవిధంగా తిలక్ నగర్‌లోని శివాలయం నూతన కమిటీని సైతం ఎన్నుకున్నారు. ఆలయ ఛైర్మెన్‌గా పుదారివార్ రమేష్, వైస్ ఛైర్మెన్‌గా యాముల్‌వార్ సుభాష్, సభ్యులు తమ్మలవార్ శ్రీనివాస్‌లతో పాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షులుగా అసపువార్ ప్రమోద్, ప్రధాన కార్యదర్శిగా బీర్యాకర్వార్ దినేష్, వైస్ ప్రెసిడెంట్‌గా నేహల్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సంఘ సభ్యులను పలువురు సత్కరించి అభినందించారు. కులస్తులు ఎదుర్కంటున్న సమస్యలు, వాటి పరిష్కారంపై నూతన కమిటీ సభ్యులు పాటుపడాలని సూచించారు.

# నేడు జిల్లా స్థాయి క్రికెట్, బాక్సింగ్ ఎంపిక పోటీలు

**నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్**

జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో 27న జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో అండర్-17 బాలుర జిల్లా స్థాయి క్రికెట్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్టు ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాంతారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1-1-2007 తరవాత జన్మించినవారు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు తమ సొంత ప్లేయింగ్ కిట్లను వెంట తెచ్చుకోవాలన్నారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు సంబంధిత వయసు ధృవీకరణ పత్రాలు బోనాఫైడ్, ఆధార్, బర్త్ సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు స్టేడియంలో రిపోర్టు చేయాలని సూచించారు.

**జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపిక పోటీలు..**

జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆదిలాబాద్ ఆధ్వర్యంలో 27న జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో అండర్-14, 17 బాలబాలికల జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్టు ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కాంతారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన క్రీడాకారులు సంబంధిత వయసు ధృవీకరణ పత్రాలతో ఉదయం 9 గంటలకు బాక్సింగ్ కోచ్ సాయికుమార్‌కు స్టేడియంలో రిపోర్ట్ చేయాలని సూచించారు.

# వాహన తనిఖీల్లో మద్యం సీజ్




**నవతెలంగాణ -ఆదిలాబాద్ అర్బన్**

సాధారణ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీల్లో డబ్బుతో పాటు మద్యం పట్టుబడుతుంది. ఆదివారం సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ డి.సాయినాథ్, వన్‌టౌన్ సీఐ కే.సత్యనారాయణ ఆధ్వర్యంలో కలెక్టర్ చౌక్‌లో వాహనాలు తనిఖీ చేశారు. మవలకు చెందిన రాజేశ్వర్ అనే వ్యక్తి బెల్ట్ షాపు నిర్వహకులు రూ. 20 వేల విలువ చేసే 93 రాయల్ స్టాగ్ లిక్కర్ బాటిల్స్ తీసుకెళు న్నాడు. తనిఖీలో అతని పట్టుకొని మద్యం సీజ్ చేశారు. రాజేశ్వర్‌ను అదుపులో తీసుకొని అదిలాబాద్ ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్టు సీఐ సత్యనారాయణ తెలిపారు.

# ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ భరోసా



**నవతెలంగాణ-సిరికొండ**

ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ భరోసా ఇస్తుందని బోథ్ కాంగ్రెస్ అభ్యర్థి ఆడే గజేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టోను వివరించారు. సిరికొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేశారని, కనీసం భవనాలను కూడా నిర్మించలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. రెండు లక్షల రుణ మాఫీ చేస్తామన్నారు. మహిళల కోసం మహాలక్ష్మి పథకం, యువతకు చేయూతనిచ్చే పథకాలను ప్రవేశ పెడుతామన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు హిమామ్, రంజాన్, కోటేశ్వర్, మాధవ్, నవీన్, మల్లేష్ పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

**నార్నూర్ :** మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని పీఏసీఎస్ ఇన్‌ఛార్జి ఛైర్మెన్ సురేష్ అడే, సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు లహుజీ సాల్వే 229వ జయంతిని నిర్వహించారు. ముందుగా సాల్వే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పరమేశ్వర్, ఫ్యాక్స్ డైరెక్టర్ దుర్గే కాంతారావు, మహేందర్ పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలు నమ్మి మోసపోవద్దు

● సదర్‌మాట్ ఆయకట్టును స్థిరీకరిస్తాం ● జాన్సన్ నాయక్‌ను ఇక్కడికి రప్పించింది నేనే ● ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్

నవతెలంగాణ-ఖానాపూర్, ఖానాపూర్‌టౌన్

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల హామీలను, ప్రజలు నమ్మి మోసపోవద్దని సీఎం కేసీఆర్ అన్నారు. ఆదివారం ఖానాపూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల బాధలు తెలుసుకొని, రైతు సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగవద్దని వారికి ప్రయోజనకరంగా ఉండేందుకు ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చాం. కాంగ్రెస్ నాయకులు దానిని రద్దు చేస్తామని పనికి మాలిన మాటలు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ ఇస్తామంటున్న ఆరు గ్యారంటీల అబద్ధపు హామీలని, ప్రజలు నమ్మి మోసపోవద్దు. రైతులకు 24 గంటల కరెంట్ అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలో, మూడు గంటలు సరిపోతుందని అంటున్న కాంగ్రెస్ కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు ఓట్ల కోసం వస్తాయని, ప్రజలకు మంచి చేసిన పార్టీ ఏదో తెలుసుకొని నిర్ణయం తీసుకోవాలి. పార్టీల వైఖరిని అంచనా వేయకుండా తొందర పాటు కావద్దన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అవినీతి, దళారులదే రాజ్యం అవుతుంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని రైతుబంధు పథకాన్ని ఇక్కడ అమలు చేస్తున్నాం. కాంగ్రెస్ బంజారా భూమలను లూటీ చేస్తే, మేము వారి సౌకర్యం కోసం బంజారాహిల్స్‌లో అన్ని హంగులతో హైదరాబాద్‌లో భవనం నిర్మించామన్నారు. గిరిజనులే స్వయం పాలన చేసుకోవాలని రాష్ట్రంలోని 3600 తండాలను, గూడాలను గ్రామ పంచాయతీలుగా చేశామన్నారు. పంజాబ్ రాష్ట్రాన్ని మించి మన రాష్ట్రంలో 3 కోట్ల టన్నుల ధాన్యం పండించుకుంటున్నామని అన్నారు. తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి, ప్రజలకు ఇచ్చిన సంక్షేమ ఫలాలను చూసి బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. రైతుబంధు ద్వారా ఎకరానికి రూ.10 వేలు ఇస్తున్నామన్నారు. ప్రయివేటు ఆస్పత్రుల్లో దోపిడీని అరికట్టి ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగు పరుచుకున్నాం. కేసీఆర్ కిట్టు కింద మహిళలకు రూ.13 వేలు ఇస్తున్నాం. వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు ఏ రాష్ట్రంలో లేనంతగా ప్రతి నెల రూ.2016 ఇస్తున్నది వాస్తవం కాదా అని కేసీఆర్ వివరించారు. కాంగ్రెస్ అంటున్న ఆరు గ్యారంటీలను నమ్మి ఓటేస్తే నష్టపోతారని సీఎం కేసీఆర్ తెలిపారు.

**సదర్‌మాట్ ఆయకట్టును స్థిరీకరిస్తాం...**

పొన్కల్ ప్రాంతంలో నిర్మిస్తున్న బ్యారేజీ సదదర్‌మాట్ ఆయకట్టు ప్రయోజనాల కోసమేనని, 15 వేల ఎకరాల ఉన్న ఆయకట్టును 20 వేలకు స్థిరీకరిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆదివారం ఖనాపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. బ్యారీజీ నుంచి సదర్‌మాట్ వరకు ప్రత్యేక కెనాల్ మంజూరైంది, బ్యారేజీ నిర్మాణం పూర్తయిన వెంటనే కెనాల్ నిర్మాణం కూడా చేస్తాం. తమ అభ్యర్థి జాన్సన్ నాయక్ అడిగిన రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల ఏర్పాటు కూడా చేస్తామని తెలిపారు. ఖానాపూర్‌ను కేటీఆర్ దత్తత తీసుకున్నారని, ఇక్కడ జాన్సన్ గెలిస్తే అభివృద్ధి వేగంగా జరుగుతుందని తెలియజేశారు. తొమ్మిదేండ్లలో ఇక్కడి ఎమ్మెల్యే పనితీరు ఏమాత్రం బాగా లేకనే జాన్సన్ నాయక్‌ను రప్పించి టికెట్ ఇచ్చానని తెలిపారు. ఆయనకు డబ్బు సంపాదించుకోవాల్సిన పనిలేదని, అమెరికాలో ఐటి కంపెనీ ఉందని తెలిపారు. జాన్సన్ నాయక్‌ను గెలిపిస్తే అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ఆయనకు ఓటేసి గెలిపిస్తే నన్ను గెలిపించినట్టేనని సీఎం కేసీఆర్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విఠల్, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు రవీందర్‌రావు, నాయకలు అంకం రాజేందర్, రామూనాయక్, ఖలీల్, సురేష్ ఉన్నారు.



# నిర్మల్ కొయ్య బొమ్మలు, పెయింటింగ్స్‌కు ప్రాధాన్యాత కల్పిస్తాం

● నిజమాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తాం ● డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ అభివృద్ధి ● విజయ సంకల్ప సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ

నవతెలంగాణ-నిర్మల్

కాంగ్రెస్, బీఆర్ఎస్ హాయంలో నిర్మల్‌లో ఎంతో ప్రాచుర్యం పొందిన నిర్మల్ కొయ్య బొమ్మలు, పెయింటింగ్స్‌కు ఆదరణ కరువైందని, తాము అధికారంలోకి రాగానే తగిన ప్రాధాన్యం కల్పించి, అభివృద్ధి పరుస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని క్రషర్ రోడ్డు మైదానంలో ఏర్పాటు చేసిన బీజేపీ సకల జనుల విజయ సంకల్ప బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనను విమర్శించారు. నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని, దీంతో ఆర్మూర్, నిర్మల్ జిల్లాల పసుపు రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రాష్ట్రంతో పాటు, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఆదివాసీ, గిరిజన, ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. దీనికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనే కారణమని విమర్శించారు. తాము గిరిజన మహిళ ద్రౌపతి ముర్మును రాష్ట్రపతి చేస్తే, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు వ్యతిరేకించాయని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేస్తామన్నారు. ఆదివాసీ, గిరిజన, ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి పెద్ద పీట వేస్తామన్నారు. కేంద్రంలో ఇటు రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ డబుల్ ఇంజన్ సర్కార్ తో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ మేరకు కుమురంభీం, రాంజీ గోండు లాంటి పోరాట యోధుల గడ్డపై ప్రచారానికి రావడం సంతోషంగా ఉందన్నారు. సభకు వచ్చినవారు తమ నినాదాన్ని గడపగడపకు తీసుకువెళ్లాలని కోరారు. తమ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మోడీ రాకతో బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సహం కల్గింది.


విజయ సంకల్ప సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ

**రాబోయేది బీజేపీ సుస్థిర పాలన...**

గత తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మల్ నియోజకవర్గంలో అభివృద్ధి ఏమి జరగలేదని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తమ స్వార్థం కోసం కుటుంబ సభ్యులతో కలిసి వందలాది ఎకరాలు భూములను కబ్జా చేశారని విమర్శించారు. అలాగే కమిషన్లపై పలు పనులు చేపట్టారని అన్నారు. తాము గెలిచాక మంత్రి చేసిన అక్రమాలను, కబ్జాలను బయటకు తీసుకు వస్తామన్నారు. తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, ఖానాపూర్, ముథోల్, అదిలాబాద్ బీజేపీ అభ్యర్థులు రమేష్ రాథోడ్, రామారావు పటేల్, పాయల్ శంకర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పోలీసుల భారీ బందోబస్తు...**

ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ సందర్భంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పోలీసులు, ప్రత్యేక బలగాలు భారీ బందోబస్తును నిర్వహించారు. మంచిర్యాల్ ఎక్స్ రోడ్ నుంచి కొండాపూర్ వెళ్లే వాహనాలను వేరే దారిలో మళ్లించారు. అడుగడుగునా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ప్రధానమంత్రి వచ్చి వెళ్లెంతవరకు ప్రత్యేక నిఘాను ఉంచారు.

## ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలి

● ముధోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి

నవతెలంగాణ-ముధోల్

ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలని ముధోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాంటెక్, మచ్కల్, ముద్గల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షోను నిర్వహించారు. ఇదివరకు రెండు పర్యాయాలు గెలుపొందిన నేను అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్లానని అన్నారు. మరోసారి తనకు అవకాశం ఇచ్చి గెలిపించినట్లయితే తప్పకుండా ప్రతి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అభివృద్ధి చేసే నాయకుడికి పట్టం కట్టాలని కోరారు. దేశంలోని ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని ఎన్నో సంక్షేమ పథకాలు అన్ని వర్గాల అభివృద్ధికి ఉపయోగపడేలా ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, విలాస్ గాదేవార్, సురేందర్‌రెడ్డి, గోవింద్ పటేల్, ఆత్మస్వరూప్, మైసాజీ, భుజంగ్‌రావు, రవీందర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి

# ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

- జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్

**నవతెలంగాణ-ఆసిఫాబాద్**

ఎన్నికలు నిష్పక్షపాతంగా, శాంతియుతంగా, సజావుగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది కృషి చేయాలని ఆసిఫాబాద్ ఎస్పీ కే.సురేష్ కుమార్ అన్నారు. ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలు, ఈవీఎం స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలన్నారు. పోలీసులు విధుల పట్ల అప్రమత్తంగా, బాధ్యతగా ఉంటు, ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందరితో మర్యాదపూర్వకంగా మెలగాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని, ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. నవంబర్ 29 మధ్యాహ్నం నుండి నవంబర్ 30న పోలింగ్ పూర్తయ్యే నిర్ణీత సమయం వరకు పోలింగ్ కేంద్రాల వద్ద విధుల్లో ఉండడం ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామాగ్రిని సురక్షితంగా కాపాడడం ముఖ్యమని అన్నారు. ఎన్నికలు మొదలయ్యే 48 గంటల ముందు నుండి పోలింగ్ కేంద్రాలలోకి అనధికార వ్యక్తులను, ఇతర వ్యక్తులను అనుమతించవద్దన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం తెలిపిన ప్రవర్తన నియమావళి పాటిస్తూ పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించే విధంగా అధికారులు సిబ్బందిని సమయాత్తపరచాలని అన్నారు. పోలీస్ కేంద్రాలు, ఈవీఎం, స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పరచి, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రిసైడింగ్ అధికారులకు అందుబాటులో ఉంటూ వారికి విధుల పట్ల సహాయకారిగా ఉండాలన్నారు. పురుషులు మహిళల ఓటర్లకు వేరువేరుగా క్యూలైన్లు ఏర్పరచడం, పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో జనాలు గుమికూడకుండా చూసుకోవడం, 200 మీటర్ల దూరంలో వాహనాలను అనుమతించవద్దని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని, ఓటర్లకు నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులను సరఫరా చేసే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చేయాలని, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి అల్లర్లు సృష్టించే వారిని ముందస్తుగా బైండోవర్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ డీఎస్పీ ఎం.వెంకటరమణ, కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్ రాణా ప్రతాప్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులు

# కార్మిక సమస్యల పరిష్కారానికి బైక్ ర్యాలీ

**నవతెలంగాణ-రామకృష్ణాపూర్**

కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మందమర్రి బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్.వెంకటస్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల హామీ ఇచ్చి నెరవేర్చ లేదని పేర్కొన్నారు. అలవెన్స్‌లపై ఐటీ మాఫీ చేయాలని బీజేపీ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వేలం పాటల ద్వారా కాకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కొత్తబావులు తెరిపించి సింగరేణి బకాయిలు వసూలు చేయించి సింగరేణికి భవిష్యత్తు కల్పించాలని అన్నారు. మారుపేర్లను వన్ టైం సెటిల్మెంట్ కింద సవరించాలని, డిపెండెంట్ల వయసును పెంచాలని చేసిన అగ్రిమెంట్లను ఇప్పటివరకు యాజమాన్యం చేయడం లేదని అన్నారు. సీఎస్ఆర్ నిధులతో ఎక్కడెక్కడో అభివృద్ధి చేసే ప్రభుత్వం కార్మిక కాలనీలలోని రోడ్లు డ్రైనేజీ వంటి సమస్యలను పరిష్కరించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వీటిపై కార్మిక వర్గానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని తెలియజేస్తూ యూనియన్ కరపత్రాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం కార్మిక వాడాలను కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడు వడ్లకొండ ఐలయ్య, జడల ప్రవీణ్, జోరుక వెంకటేష్, శ్రీధర్, అలవాల సంజీవ్, బేతి భరత్, లింగాల.రమేష్, బుద్దే సురేష్, చైతన్యరెడ్డి పాల్గొన్నారు.





## బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



**నవతెలంగాణ-దిలావర్‌పూర్**

బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నిర్మల్ జిల్లా అధికార ప్రతినిధి ముడుసు సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి మంచి స్పందన ఉందని, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నిర్మల్ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాల్దె అక్షర అనిల్, బీఆర్ఎస్ నాయకులు దనే రవి, వెలుగు రాజేశ్వర్, సప్పల రవి, రావుల రవి, బీఆర్ఎస్ సేవాదళ్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అంబగడ్డి ముత్తన్న, సాంగ్వి వినోద్, చిట్టి సుభాష్, కప్పగంటి అనిల్, అశోక్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేసే వ్యక్తికే ఓటేయాలి



**నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్**

సమస్యల పరిష్కారానికి కృషి చేసే వ్యక్తికే ఓటేయాలని స్వతంత్ర అభ్యర్థి తనయుడు అల్లూరి అభిశేక్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఓ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో ఉన్న శ్రీనివాసరెడ్డి తనకు ఎన్నో కంపెనీలు ఉన్నాయని చెప్పుకుంటున్నాడని కానీ అందులో దాదాపుగా బోగస్ కంపెనీలేనని ఆయన పేర్కొన్నారు. అందుకు ఉదాహరణగా ఆదిలాబాద్ పట్టణంలో నైస్ టెక్నాలజీ అనే కంపెనీకి బోగస్‌గా అడ్రస్ ఎందుకు ఇవ్వడం జరిగిందని నైస్ టెక్నాలజీ అనే కంపెనీ కూడా లేదని అన్నారు. మరొక ఆగ్ టెక్ ఫార్మ్ అనే కంపెనీకి కూడా ఎందుకు ఇచ్చారో తెలుపాలని ఆయన ప్రశ్నించారు. స్థానికంగానే ఇలాంటి కంపెనీలు ఉంటే మరి అమెరికాలో ఎన్ని అసలైన కంపెనీలు ఉన్నాయో లేవో అర్థం కాని పరిస్థితి ఉందని అన్నారు. ఎన్నికల అప్పుడే శ్రీనివాసరెడ్డి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పడం మోసపూరిత వాగ్దానమేనని అన్నారు. రెండు సంవత్సరాల నుండి యువతకు ఉపాధి కల్పించడంలో ఎందుకు ఒక కంపెనీ నేను కూడా స్థాపించలేదో తెలుపాలని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ అశోక్, మాజీ ఎంపీటీసీ సంజయ్, మంగేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**నవతెలంగాణ-తలమడుగు**

అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ధనశ్రీ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని సుంకిడి గ్రామానికి చెందిన షేక్ సమీర్ హిందూ దేవుళ్లను కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు అదే గ్రామానికి చెందిన అంబటి సుభాష్ ఫిర్యాదు మేరకు షేక్ సమీర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్**

అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఆదిలాబాద్ రూరల్ ఎస్సై ముజాయిద్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని తంతోలి దగ్గర పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా కారులో అక్రమంగా తరలిస్తున్న రూ.3లక్షల 4వేల 950 విలువగల మద్యాన్ని గుర్తించి పట్టుకున్నాం. మద్యాన్ని, కారును సీజ్ చేసినట్టు ఎస్సై తెలిపారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**నవతెలంగాణ-తాండూర్**

తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఆవరణలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఐనాల సైదులు సంబరాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను బాధ్యతాయుతంగా పొందాలన్నారు. ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభాత్రత్వాన్ని అందించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఉమారాణి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పరిమళ, బాబూరావ్, వైస్ ప్రిన్సిపాల్ కోట రాజ్ కుమార్, ఉపాధ్యాయులు కట్ల రవీందర్, కౌసర్, శోభ, విజయ్ పాల్గొన్నారు.



Format C-1
(For candidate to publish in Newspapers, TV)
Declaration about criminal cases
(As per the judgment dated 25 September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.53 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Uninon of India & Anr.)

Name and address of candidate : **RRAAVI SRINWASS**
Name of political party : **INDIAN NATIONAL CONGRESS PARTY**
Name of Election : **ASSEMBLY ELECTION**
Name of Constituency : **SIRPUR (001)**

I RRAAVI SRINWASS, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

| SI.No | Pending Criminal Cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of court | Case No. and status of case | Section (S) of Acts concerned and brief description of offence(S) | Name of Cout & Date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed |
| 1. | JFCM, SIRPUR T | 49 / 2017 (Pending) | 341, 447, r/w - 34 IPC, Forest Act. 20(i)(c) (ii) of AP Forest Act.1967. | Not Applicable | Not Applicable |
| 2. | JFCM, SIRPUR T | 457/2019 (Pending) | 147, 188, 341 r/w - 149 IPC | Not Applicable | Not Applicable |
| 3. | JFCM, SIRPUR T | 405/2019 (Pending) | 160, 188 IPC | Not Applicable | Not Applicable |
| 4. | JFCM, SIRPUR T | 240 / 2019 (Pending) | 504 IPC | Not Applicable | Not Applicable |
| 5. | JFCM, SIRPUR T | 33 / 2018 (Pending) | 147, 188, 341 r/w - 149 IPC | Not Applicable | Not Applicable |
| 6. | JFCM, SIRPUR T | 48 / 2018 (Pending) | 147, 188, 341 r/w - 149 IPC | Not Applicable | Not Applicable |
| 7. | JFCM, SIRPUR T | 50 / 2018 (Pending) | 147, 188, 341 r/w - 149 IPC | Not Applicable | Not Applicable |
| 8. | JFCM, SIRPUR T | 709 / 2020 (Pending) | 143, 147, 341 342, 353 r/w - 34 IPC, U/S-3 of Epidemic Diseases Act. | Not Applicable | Not Applicable |
| 9. | JFCM, SIRPUR T | 15 / 2021 (Pending) | 143, 147, 148 448, 307, 427, 324, 323, 290 506 r/w 144, 149 IPC | Not Applicable | Not Applicable |
| 10. | Addl.JFCM, Asifabad | 289 / 2022 (Pending) | 269, 270, 271 r/w - 149 IPC | Not Applicable | Not Applicable |
| 11. | Asst. Sessions Judge, Asifabad | 288 / 2021 (Pending) | 143, 148, 448, 307, 427, 324, 323, 290, 506 r/w 114, 149 IPC | Not Applicable | Not Applicable |

Sd/-
**RRAAVI SRINWASS**

## జోరు తగ్గని ప్రచారం

**నవతెలంగాణ-నార్నూర్**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఎన్నికల ప్రచారానికి రెండు రోజులే ఉండడంతో అభ్యర్థుల తరపున నాయకులు నార్నూర్, గాదిగుడ మండలాల్లో హోరాహోరి ప్రచారం నిర్వహించారు. పార్టీలు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నారు. గ్రామాల్లో తమకు అనుకూలంగా ఉన్న నాయకులతో కలిసి ఓటర్లను కలుస్తూ తమ అభ్యర్థిని గెలిపించాలని కోరుతున్నారు. గ్రామాల్లో ఎప్పుడు కానిపించని నాయకులు ఓట్ల కోసం ఇప్పుడు ప్రచారంలో తిరుగుతుండడంతో ఓటర్లు అయోమయంలో ఉన్నారు. ఎవరికీ ఓట్లు వేసి గెలిపిస్టే గ్రామ సమస్యలు తీరుతడంతో పాటు అభివృద్ధి చేస్తారో ఓటర్లు ఆలోచనలు ఉన్నారు.

## గ్రామాల్లో బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం, మోటర్ సైకిల్ ర్యాలీ

**నవతెలంగాణ-తాంసి**

ఎన్నికల ప్రచారం మరో రెండు రోజుల్లో ముగియనుండగా ఆదివారం మండల కేంద్రం నుండి పలు గ్రామాల్లో ప్రచారంలో భాగంగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ పాల్గొని శ్రేణులను ఉత్సహ పరిచారు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలతోనే ప్రజలు లబ్దిపొందారన్నారు.కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మాటలు నమ్మడానికి ఎవరు సిద్దంగా లేరన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మరెన్నో అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టబొతుందని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడిభోజారెడ్డి, జెడ్పీటీసీ తాటిపెల్లి రాజు, కన్వీనర్ అరుణ్, నాయకులు శ్రీధర్ రెడ్డి, వెంకన్న, రఘు, సదానందం, గజానన్, అశోక్, గోవర్ధన్ రెడ్డి, రమణ, నారాయణ, నర్సింగ్ పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**నవతెలంగాణ-నస్పూర్**

నస్పూర్ మున్సిపాలిటీలో ఆదివారం మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల భాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీసీసీ సుందరయ్య కాలనీలోని మాల సంఘం భవనం నుంచి సీసీసీ కార్నర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. మాల సంఘం అధ్యక్షుడు మనోజ్ మాట్లాడుతూ అన్నదమ్ముల వలే కలిసున్నా మాల మాదిగలను బిజెపి ప్రభుత్వం ఎన్నికల లబ్ది కోసం ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల టీం అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జువ్వాజి నందయ్య, మాల సంక్షేమ సంఘం నాయకులు తలారి రాజు, తలారి పున్నయ్య, బత్తుల వెంకటస్వామి, దేవి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చేసిన అభివృద్ధి మరోసారి గెలిపిస్తుంది



**నవతెలంగాణ-జన్నారం**

తెలంగాణలో చేసిన అభివృద్ధే బీఆర్ఎస్‌ను మరోసారి అధికారంలోకి తెస్తుందని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం మండలం పొన్కల్, లింగయ్యపల్లె, ధర్మారం, బాదంపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్ర పురుషోత్తం, లక్ష్మి, పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్**

కార్తీక పౌర్ణమి వేడుకలు జిల్లాలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం వేకువజాము నుండే ఆలయాలన్నీ సందడిగా మారిపోయాయి. పట్టణంలోని పురాతన కాలం నాటి శ్రీ రామచంద్ర గోపాల కృష్ణమఠంలో మఠాధిపతి శ్రీశ్రీ యోగానంద సర్వస్వతి చేతుల మీదుగా పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. వందలాది సంఖ్యలో మహిళలు, యువతులు కాకడ హారతులు వెలిగించి పూజలు చేశారు. దీపదానం, గోపూజ లాంటి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే జోగురామన్న కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయాన్ని దర్శించుకున్నారు. ప్రత్యేక హారతులు, పూజాది క్రతువులో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలను స్వీకరించారు. కాగడ హారతులు అందచేసి స్వామివారిని ఆరాధించారు. భక్తులతో కలిసిపోయి భజన సంకీర్తనలు ఆలపిస్తూ భక్తి భావాన్ని చాటారు. భగవంతుడి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్తిక మాసం సందర్భంగా భక్తి భావాన్ని చాటేలా ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. అటు వేకువ జామున మహిళలు, యువతులు మఠం ప్రాంగణంలో చేపట్టిన దీపారాధన ప్రత్యేక ఆకర్శణగా నిలిచింది. తెల్లవారుజామున ఆలయానికి వచ్చిన భక్తులు ప్రత్యేక దీపాలంకరణలో పాల్గొన్నారు. మహిళలు, యువతులు దీపాలను వెలిగించి ఆలయ ప్రాంగణంలో వాటిని అందంగా అలంకరించారు. దీపాల వెలుతురుతో ఆలయ ప్రాంగణం ప్రత్యేక శోభను సంతరించుకుంది. ఆలయంలో ప్రత్యేక హారతులను అందచేశారు. మఠాదిపతి శ్రీ యోగానంద సరస్వతి నేతృత్వంలో ఆలయంలో కాకడా హారతులు అందించారు. భక్తి గీతాలను ఆలపిస్తూ... స్వామి వారికి పూజలు జరిపారు. భారీ ఎత్తున హాజరైన భక్తుల సమక్షంలో కాకడ హారతులు అందచేసి భక్తి భావాన్ని చాటుకున్నారు.

**Format C-1**

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: HARISH BABU PALVAI , H.No. 3-4-20, Kagaznagar

Name of political party: BHARATIYA JANATA PARTY.

Name of Election: Telangana Stae Legislative Assembly

*Name of Constituency: Sirpur - 01

I HARISHBABU PALVAI, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | JFCM Sirpur | CC No. 400/2018 | Pending | Unlawful assembly, Rioting, wrongful restraint |
| 2 | JFCM Sirpur | CC No. 412/2018 | Pending | Disobedience order and public nuisance |
| 3 | JFCM Sirpur | CC No. 404/2019 | Pending | Unlawful Assembly |
| 4 | JFCM Sirpur | CC No. 493/2021 | Pending | Unlawful assembly, Rioting |
| 5 | JFCM Sirpur | CC No. 657/2020 | Pending | Likely to Spread infection |
| 6 | JFCM Sirpur | CC No. 710/20 | Pending | Epidemic Disease and Disaster |
| 7 | JFCM Sirpur | CC No. 720/2020 | Pending | Unlawful Assembly, wrongful restraint |
| 8 | JFCM Sirpur | PRC No. 18/22 | Pending | attempt to Murder |
| 9 | JFCM Sirpur | PRC No. 26 / 22 | Pending | attempt to Murder |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & punishment imposed | Description of offence(s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1 | No | No | No |

Sd/-
HARISHBABU PALVAI

# అభివృద్ధి చూసి ఓటు వేయండి

- ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**నవతెలంగాణ-లక్షెట్టిపేట**

అభివృద్ధిని చూసి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్ రావ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాత బస్టాండ్ సమీపంలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివాకర్ రావు సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాభివృద్ధిని అలాగే, మేనిఫెస్టోను వివరించారు. ప్రలోభాలకు, అనవసర వ్యాఖ్యలపై స్పందించి తొందరపాటు నిర్ణయాలు తీసుకునేముందు ఆలోచించాలన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ నల్మాస్ కాంతయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ పొడేటి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, సీనియర్ నాయకులు నడిమెట్ల రాజన్న, చాతరాజు రాజన్న, కట్ల చంద్రయ్య పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజన్లకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయాలి

**నవతెలంగాణ-కాగజ్‌నగర్**

ఈ నెల 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ బూత్‌ల వద్ద సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయాలని సీనియర్ సిటిజన్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది వరకే రాష్ట్ర అధ్యక్షులు నర్సింహారావు 21న రాష్ట్ర చీఫ్ ఎలక్షన్స్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారని తెలిపారు. వయోవృద్దులు లైన్లో నిలవడం కష్టంగా ఉంటుందన్నారు. అధికారులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు.

# పాఠశాలలో పాము హల్‌చల్

**నవతెలంగాణ-నార్నూర్**

మండలంలోని తాడిహత్నూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో ఆదివారం పాము హల్‌చల్ చేసింది. ఆదివారం సెలవు ఉండటంతో పిల్లలు బడిలో లేకపోవడంతో ఎటువంటి హాని జరగలేదు. పామును చూసిన స్థానికులు పామును చంపేశారు. పాఠశాలల వెనక పరిసరాలను పరిశుభ్రం చేయించాలని, ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## పెన్‌గంగా నదిలో కార్తీక చక్రస్నానాలు

నవతెలంగాణ-తాంసి

భీంపూర్ మండలంలోని వాడూర్ పెన్ గంగా నదిలో ఆదివారం భీంపూర్, తాంసి తలమడుగు మండలాలతో పాటు మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన భక్తులు కార్తీక చతుర్ మాస చక్రస్నానాలు ఆచరించారు. గంగమ్మ తల్లికి విశేషపూజలు చేశారు. స్వామి శివానంద సరస్వతి భారతి ప్రవచనాలు బోధించారు. అనంతరం మహాయజ్ఞం, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్, వడూర్, అర్లి-టి, అంతర్గాం సర్పంచులు హనుమాన్ దాస్, గొల్లి రామ భాయి, భక్కి లలితా, ఎంపీటీసీ తోటి భోజన్న, ఉప సర్పంచ్ వెంకట్ స్వామి, గ్రామ పెద్దలు చిల్కూరి సంజీవ్ రెడ్డి, అడ్డి శ్రీనివాస్ రెడ్డి, కావటి దేవారెడ్డి, గడ్డం నవీన్ రెడ్డి, అఖిల్, బద్దం రాకేష్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



**Format C-1**
**(For candidate to publish in newspapers TV)**
**Declaration about Criminal Cases**
**(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)**

**Name and Address of candidate :** AJMEERA ATHMARAO
**Name of Political Party:** BHARATIYA JANATA PARTY
**Name of Election :** Legislative Assembly (Telangana State)
**Name of Constituency:** 005 - ASIFABAD Assembly Constituency

I AJMEERA ATHMARAO a candidate for the above-mentioned election, declare for publicinformation the following details about my criminal antecedents:

| SI.No | Pending Criminal Cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of court | Case No. and status of case | Section (S) of Acts concerned and brief description of offence(S) | Name of Cout & Date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed |
| 1. | Assistant Session Judge's court, at. Asifabad. | S.C 110/2016 | U/s/147,148,341 ,307,332,353 r/w 34 I.P.C | Not Applicable | Not Applicable |
| 2. | JMFC-II Asifabad. | C.C No.76/2018 (Pending) | U/s.147,148,188 r/w.149 I.P.C. | Not Applicable | Not Applicable |
| 3. | Prl.JMFC Asifabad. | Cr No.58/2018 (Pending) | U/s.143, 447,153A r/w 149 I.P.C and 3&4 of PDPP Act. | Not Applicable | Not Applicable |
| 4. | Prl.JMFC Asifabad. | C.C No. 550/2023 (Pending) | U/s.143,188,341, 353 r/w 149 I.P.C | Not Applicable | Not Applicable |
| 5. | Sessions Judge Spl. Court for S.C & S.T Atrocities Court Adilabad. | S.C No.3/2022 (Pending) | U/s.376(2)(n), 201, 506, 417, 420,341,290 r/w.34 I.P.C Section 3(2)(Va) ofS.C.S.T(POA) Act. | Not Applicable | Not Applicable |
| 6. | JMFC-II Asifabad | C.C 289/2021 (Pending) | U/s.269,270,271 r/w.149 I.P.C | Not Applicable | Not Applicable |
| 7. | Prl.JMFC Asifabad. | Crime No. 168/2022 (Pending) | U/s.448, 420,354, 294-B, 506,r/w.34 I.P.C | Not Applicable | Not Applicable |
| 8. | Prl.JMFC Asifabad. | C.C 408/2023 (Pending) | U/s.353,143,341 ,506,294 -B,147 r/w 149 IPC | Not Applicable | Not Applicable |
| 9. | Prl.JMFC Asifabad. | C.C 587/2023 (Pending) | U/s.447,143,147 ,148,341 ,324,427,452,50 6 r/w 149 1.P.C and Section 3 of PDPP Act. | Not Applicable | Not Applicable |

Sd/-
AJMEERA ATHMARAO

## జోగు రామన్నను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలి

- సాయి వైకుంఠ ట్రస్ట్ చైర్మెన్ డా.రవికిరణ్ యాదవ్

నవతెలంగాణ- ఆదిలాబాద్ అర్బన్

ఆదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఎమ్మెల్యే జోగురామన్నను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని సాయి వైకుంఠ ట్రస్ట్ చైర్మెన్ డా. రవికిరణ్ యాదవ్ కోరారు. ఎమ్మెల్యే జోగురామన్నకు మద్దతుగా ఆదివారం రవి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా డా. రవికిరణ్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి జోగురామన్న విశేష కృషి చేస్తున్నారన్నారు. ఆయనకు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మరోసారి కారు గుర్తుకే ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులూ వేణుగోపాల్ యాదవ్, పురుషోత్తం యాదవ్ పాల్గొన్నారు.

## నేడు బీఎస్పీ ఆశీర్వాద సభ



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని రవీంద్ర నగర్-1లో సోమవారం బహుజన ప్రజా ఆశీర్వాద సభను నిర్వహిస్తున్నట్టు సిర్పూర్ తాలుకా అధ్యక్షులు డోకే రాజన్న తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఈ సభకు ముఖ్య అతిథిగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఉత్తర తెలంగాణ చేరికల కమిటీ కార్యదర్శి హర్షద్ హుస్సేన్ హాజరవుతారన్నారు. ప్రతి గ్రామం బహుజన వారసులు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి జాడి తిరుపతి, నీలగౌడ్, కుమార్, బుదజీ, బిక్షాపతి, సతీష్, రమేష్, కొండయ్య పాల్గొన్నారు.

## వసతులు కల్పించలేదని భక్తుల ఆగ్రహం



నవతెలంగాణ-దండేపల్లి

తెలుగు రాష్ట్రాలలో రెండో అన్నవరంగా పేరుగాంచిన సత్యనారాయణ స్వామి దేవస్థానంలో కార్తీక జాతర సందర్భంగా భక్తులు అసౌకర్యాలకు గురయ్యారు. గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో వసతులు కల్పించలేదని భక్తులు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా కార్తీకమాసం పురస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివస్తారు. అందుకు అనుగుణంగా వసతులు కల్పించాల్సిన ఆలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ గూడెం సత్యనారాయణ స్వామి దేవస్థానాన్ని పవిత్రంగా భావిస్తామన్నారు. కార్తీక జాతర సోమవారంతో ముగియనుండడంతో వ్రతాలు ఆచరించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు గురికాకుండా వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# పథకాలు కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇవ్వాలి

- ఎమ్మెల్యే జోగు రామన్న

**నవతెలంగాణ -ఆదిలాబాద్ అర్బన్**

ప్రజా సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగాలంటే తిరిగి బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలని, పథకాలను ప్రజలకు దూరం చేసేలా బీజేపీ, కాంగ్రెస్‌లు వ్యవహరిస్తున్నాయని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో ఆదివారం ఆయన పర్యటించారు. దుర్గానగర్, న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ, బంగారి గూడ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ సంస్కృతిని తలపించేలా బోనాలు ఎత్తుకుని మహిళలు ప్రచారంలో పాల్గొనగా, గజమాలలతో ఘనంగా సత్కరించి ఎమ్మెల్యేపై అభిమానాన్ని చాటుకున్నారు. రోడ్ షోలో భాగంగా ప్రభుత్వ పథకాల సరళిని వివరించారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమాన్ని కోరి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా


ప్రచారంలో ఎమ్మెల్యే రామన్నను గజమాలతో సత్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సమర్థవంతమైన పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల సమయంలో కల్లిబొల్లి మాటలు, బూటకపు హామీలతో రాజకీయ పబ్బం గడుపుకునేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు ఎటువంటి అడ్డంకి లేకుండా కొనసాగాలంటే, అభివృద్ధి నిర్విరామంగా జరగాలంటే తిరిగి కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తిరిగి అభివృద్ధికే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, కౌన్సిలర్ పవన్ నాయక్, నాయకులూ విజ్జగిరి నారాయణ, మహాకాల్ అజయ్, విలాస్, ప్రవీణ్, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# తండ్రికి మద్దతుగా కుమార్తె ప్రచారం



**నవతెలంగాణ-తాండూర్**

తండ్రి గెలుపు కోసం కూతురు ప్రచారం నిర్వహించింది. బెల్లంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్ తరపున ఆయన కూతురు వర్ష మండలంలో విస్తృతంగా పర్యటించారు. మహిళ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారంటిలను వివరించి హస్తం గుర్తుకు ఓటేసి తన తండ్రి వినోద్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పేదల కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలేదని, కాంగ్రెస్ మహిళలను ఆకుట్టనేల పథకాలను అమలు చేస్తుందని, ఆలోచించి ఓటేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూరం రవీందర్ పేరం శ్రీనివాస్ కాపర్తి సుభాష్ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నవతెలంగాణ-నస్పూర్**

శాసనసభ నియోజకవర్గ సాధారణ ఎన్నికలు పోలింగ్ అనంతరం డిసెంబర్ 3న చేపట్టే కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణలో కౌంటింగ్ సూపర్‌వైజర్లు, మైక్రో అబ్జర్వర్లు, సహాయకులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలలో భాగంగా డిసెంబర్ 2న 2వ విడత శిక్షణ కార్యక్రమంలో కౌంటింగ్‌కు సంబంధిత అంశాలను తెలుసుకోవాలన్నారు. కేంద్రంలో లెక్కింపు విధానం, టేబుళ్లు, ఇతర ఏర్పాట్లపై శిక్షణ అనంతరం గుర్తింపు కార్డులు అందజేస్తామన్నారు. సమయానికి ముందే కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అవసరమైన ఏర్పాట్లు, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పరిశీలించుకోవాలని, ఎలాంటి సమస్య ఉన్న అధికారులకు సమాచారం అందించాలన్నారు. అధికారులతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలచే నియమించబడిన ఏజెంట్లకు కనిపించే విధంగా పూర్తి పారదర్శకంగా లెక్కింపు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. వివరాలు నమోదు చేసే సమయంలో ఒకటికి రెండు సార్లు పరిశీలించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరులు బి.రాహుల్, సబావత్ మోతిలాల్, రిటర్నింగ్ అధికారులు రాములు, సిడాం దత్తు, జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. రమేష్ పాల్గొన్నారు.

**కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్ల పరిశీలన...**

**హాజీపూర్ :** మండలం ముల్కల్ల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ పరిశీలించారు. కేంద్రంలో పూర్తి స్థాయి వసతులు ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి తప్పులు జగరకుండా పాదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 743 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# ఎన్నికల నిర్వాహణకు పట్టిష్టమైన నిఘా

- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి
- డ్రోన్ పెట్రోలింగ్ యూనిట్ ప్రారంభం


డ్రోన్ పెట్రోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న రామగుండం సీపీ

**నవతెలంగాణ-వేమనపల్లి**

తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు, ప్రాణహిత పరివాహక ప్రాంతంలో డ్రోన్‌తో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ముందస్తు యాంటీ ఎక్స్ట్రిస్ట్ ఆపరేషన్స్ లో భాగంగా ఆదివారం నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేమనపల్లి ఫెర్రీ పాయింట్ వద్ద డ్రోన్ పెట్రోలింగ్ యూనిట్‌ను మంచిర్యాల డీసీపీ సుదీర్ రామ్‌నాథ్ కేకెన్, మనోజ్ ఐపీఎస్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ప్రాణహిత నది పరివాహక ప్రాంతంలో ప్రత్యేక నిఘాలో భాగంగా మావోయిస్టుల కదలికలు, వారు ఏదైనా సంఘటనలకు పాల్పడే సమాచారం ముందస్తుగా తెలుసుకోవడం కోసం సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించి డ్రోన్ పెట్రోలింగ్ యూనిట్ ఏర్పాటు చేశామని అన్నారు. దని కోసం కానిస్టేబుల్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇప్పించామని ఈరోజు నుంచి ఎన్నికలు పూర్తి అయ్యేవరకు డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సరిహద్దు ప్రాంత ప్రజలకు ఒక సురక్షితమైన, ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ అమూల్యమైన ఓటును స్వేచ్ఛ వాతావరణంలో వినియోగించు కోనేలా చూడవలసిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని, అందులో భాగంగా పెట్రోలింగ్ యూనిట్‌ను ప్రారంభించామని అన్నారు. మంచిర్యాల జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకి సబందించి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పోలింగ్ లొకేషన్స్‌లో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేషామన్నారు. భారత ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఈ పోలింగ్ స్టేషన్స్‌లో మూడంచల భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా కేంద్ర బలగాలు సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్, జార్కండ్, ఆర్మ్మార్ బెటాలియన్ వారు కమీషనరేట్ వచ్చారని, వారిని ఎన్నికల విధుల్లో వినియోగించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలలో స్ట్రైకింగ్ ఫోర్సెస్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సెస్, క్యూ ఆర్టీ టీమ్స్, ఎస్ఎస్టీ టీమ్స్, ఎఫ్ఎస్టీ టీమ్స్, ఎంసీసీ టీమ్స్ చాలా యాక్టివ్‌గా పని చేయడం జరుగుతుందని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికలు జరిగే విధంగా పోలీస్ అధికారులు సిబ్బంది పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ మోహన్, చెన్నూర్ రూరల్ సీఐ విద్య సాగర్, ఎస్ఐబీ ఇన్స్‌పెక్టర్ మంగీలాల్, నీల్వాయి ఎస్సై సుబ్బారావు, కోటపల్లి ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

# సామాన్యులకు అండ.. బీఆర్ఎస్ జెండా



**నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్**

బీఆర్ఎస్ జెండా సామాన్యులకు అండగా ఉంటుందని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పట్టణంలోని వార్డుల్లో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. కుట్టు మిషన్‌లో బట్టులు కుట్టుతూ ఓటర్ల దృష్టిని ఆకర్షించారు. అంతకు ముందు రవీంద్రనగర్‌లో అయ్యప్ప స్వామి పల్లకి సేవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిచారు. అభివృద్ధి చేసి చూపిన బీఆర్ఎస్ పైనే ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, ఎన్నికల్లో ఎమ్మెల్యే జోగురామన్న భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆయనతో పాటు నాయకులున్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న జర్నలిస్టులు



**నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్**

భారత ఎన్నికల కమిషన్ తొలిసారిగా జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్ ద్వార ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈనేపథ్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో గల సీపీఓ కార్యాలయంలో పలువురు పాత్రికేయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సమయంలో విధి నిర్వహణలో ఉండే జర్నలిస్టులకు తొలిసారిగా ఈ అవకాశాన్ని కల్పించడం పట్ల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏర సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు.

# పోలీసులు ఉన్నారనే భరోసానే ఫ్లాగ్‌మార్చ్

**నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్**

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు ప్రజలకు పోలీసులు ఉన్నారని భరోసా కల్పించాలనే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని డీఎస్పీ ఉమెందర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మహాలక్ష్మి వాడ, కుర్షిద్‌నగర్, క్రాంతినగర్, చిల్కూరి లక్ష్మీ నగర్, రైల్వే స్టేషన్, శివాజీ చౌక్, దేవిచంద్ చౌక్, వన్‌టౌన్ మీదుగా బీఎస్ఎఫ్ బలగాలు, స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలు ప్రశాంతంగా ఎటువంటి సమస్యాత్మక వాతావరణం లేకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడానికి పోలీసులు ఉన్నారనే నమ్మకాన్ని కల్పించడానికే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామని డీఎస్పీ తెలిపారు. జిల్లాకు ఇప్పటి వరకు ఎనిమిది కంపెనీల కేంద్రబలగాలు చేరుకున్నాయని, అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా బాధ్యత, అప్రమత్తతతో విధులను పోలీసు వ్యవస్థ పకడ్బందీగా ప్రణాళికను రూపొందించి అవలంబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వన్, టూ టౌన్, రూరల్ సీఐలు కే సత్యనారాయణ, అశోక్, సైదారావు, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ నవీన్ పాల్గొన్నారు.